
కథ

# రక్షాబంధన్

గోళ్లమూడి పద్మజ

అవి సెపరేట్ స్టేట్ కోసం బీహార్‌లోని రాంచీలో ఝార్ఖండ్ అల్లర్లు ఉధృతంగా ఉన్న రోజులు. రాంగోపాల్‌కి వైజాగ్‌నుంచి రాంచీకి ట్రాన్స్‌ఫర్ అయింది. సామాను లారీలో పంపించి రాంగోపాల్, జానకి, పిల్లలు-స్వాతి, సౌమ్య రెండు సూట్‌కేసులతో బొకారో ఎక్స్‌ప్రెస్ ఎక్కారు.



రైలు కదలగానే ఒకావిడ సూట్‌కేసులను సీటుకింద ఉన్న రింగ్‌కి చైనుతో కట్టి తాళం వేస్తూ జానకితో, 'రూర్కెలా స్టేషన్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలమ్మా పెట్టెలు లాగేస్తారు...' అంటూ మాటలు కలిపింది. 'అసలే ఆడపిల్లలతో వెళ్తున్నావు...జాగ్రత్తమ్మా. అయినా మనలాంటి సాదాసీదా వాళ్లనేం చెయ్యరనుకో. మేము ఎచ్.ఇ.సి. క్వార్టర్స్‌లో ఇరవై ఏళ్లనుంచి ఉంటున్నాం. అక్కడేం భయముండదు. టౌన్‌లో ఉండేవాళ్లకి కొన్ని అవస్థలు తప్పవు' అంటూ ఆవిడ రాంచీ గురించి చాలా విషయాలు చెప్పింది.

రాత్రి రైల్లో చాలా భయపడింది జానకి. సెపరేట్ బెర్తులు తీసుకున్నప్పటికీ స్వాతి, సౌమ్యలను ఒకే బెర్త్‌మీద పడుకోబెట్టి తను పక్కనే కూచుంది. 'నీకంతా చాదస్తం' అని విసుక్కుని రాంగోపాల్ అప్పర్ బెర్త్ ఎక్కి పడుకున్నాడు.

రాంచి స్టేషన్‌లో రైలు ఆగగానే పెద్దగా హాహాకారాలు, ఏవో పాటలు వినిపించాయి. స్టేషనంతా కాషాయరంగు జెండాలు పట్టుకున్న జనంతో కిటకిట లాడుతోంది. రైలుదిగి వాళ్లనే చూస్తుండిపోయిన జానకితో, 'ఊఁ...పద పద....ఇవిక్కడ మామూలేలే. మనం ఇంక ఇలాంటి వాటికి అలవాటు పడాలి' అన్నాడు రాంగోపాల్.

బయటకు వచ్చి అక్కడ వెయిట్ చేస్తున్న ఆఫీసు జీపు వద్ద ఉన్న విశ్వాస్‌ను ఇంతకు ముందు చూసి ఉండడం వల్ల గుర్తు పట్టాడు. అంతా జీపెక్కారు. జీపు బయల్దేరింది. ఫిరయాలాల్ చౌక్ దాటి మెయిన్ రోడ్ మీదుగా డొరండా వైపు వస్తుండగా వాహనాలన్నీ అక్కడ ఆగిపోయి ఉండడం చూసి డ్రైవర్ దిగి వాకబు చేశాడు.

'డొరండా జంక్షన్‌లో ఆటోడ్రైవర్ని ఎవరో పొడిచేశారట, సార్. డ్రైవర్లంతా రోడ్డు బ్లాక్ చేశారు. చూడండి...శవాన్ని ఎలా వేళ్లాడగట్టారో' అన్నాడు డ్రైవర్ హిందీలో.

అటుచూసిన జానకి ఒక లావుపాటి వెదురు మీద దండెం మీద బట్టలు ఆరేసినట్టుగా పడివున్న డెడ్‌బాడీని చూసి కెవ్వున అరిచి పక్కకి ఒరిగిపోయింది. రాంగోపాల్ ఆమె ముఖాన్ని తడి రుమాలుతో తుడిచి మెల్లగా తట్టి లేపాడు.

'సాబ్! మీరు వెనక్కి వెళ్లి ఏదైనా హోటల్లో బసచేయండి ఇవాల్టికి. నెక్స్ట్ హినూ చౌరస్తా దాటగానే మన ఆఫీసే. నేను నడిచి ఆఫీసుకు వెళ్లిపోతాను.' అని దిగి పక్కనుంచి నడుచు కుంటూ వెళ్లి పోయాడు విశ్వాస్.

"ఇలా అయితే మేమ్ సాబ్ ఎలా ఉండగల రిక్కడ? చూడం డటు...స్కూలు పిల్లలు పక్కనుంచి నడుచుకుంటూ ఎలా పోతున్నారో' అన్నాడు డ్రైవర్.

అందరూ అటు చూశారు. ముక్కుకి రుమాలు అడ్డం పెట్టుకుని చెత్తకుండీని దాటింత తేలిగ్గా శవాన్ని

పక్కనుంచి వెళ్తున్నారు పిల్లలు.

"సాబ్! మీరు భయపడాల్సిందేం లేదు, సాబ్. మీరు, పిల్లలు కూడా అలవాటు పడిపోతారు. నాలుగైదు మంచి కాన్వెంట్లు దొరండాలో వున్నాయి సాబ్! ఎన్నెన్ని గొడవలు జరుగుతున్నా విద్యార్థులు, ఉద్యోగస్తులు మరబొమ్మల్లా వారి విధులకు హాజరవుతూనే వుంటారు సాబ్.' జీపు వెనక్కు మళ్లిస్తూ చెప్పాడు డ్రైవరు.

'ఏదో దొంగసొమ్ము రవాణా గురించి పోలీసులకు చెప్పివుంటాడు సాబ్! పొడిచేశారు. మనం ఏదీ చూసీ చూడనట్టు పట్టించుకోకుండా ఉంటే సేఫ్‌గా ఉంటాం. గంట క్రితం మేం వస్తున్నప్పుడు ఇక్కడిదేం లేదు సాబ్! ఈ వూళ్లో అంతే సాబ్! ఉరుములేని వానల్లా గొడవలు ఇట్టే వచ్చి ఇట్టే పోతాయి. కావాలంటే మరో రెండుగంటల తర్వాత వచ్చి చూడండి...ఇదే స్థలంలో ఏ పెళ్లి ఊరేగింపో ఉంటుంది. హా... హా...' పెద్దగా నవ్వుతూ డ్రైవర్ చెప్తుంటే జానకి గుండె అదిరిపోయింది.

రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న లాడ్జి ముందు జీపు ఆగగానే స్వాతి, 'అదేంటి, డాడీ, మళ్లీ స్టేషన్‌కే వచ్చాం? వైజాగ్ వెళ్లిపోతామా' అనడిగింది, అంతవరకు హిందీలో జరిగిన సంభాషణ అర్థం కాకపోవడంవల్ల.

'ఏమండీ, తిరిగి వెళ్లే బొకారో ఎక్స్‌ప్రెస్ ఎన్నిగంటలకో కనుక్కోండి...నేనూ, పిల్లలూ వెళ్లిపోతాం. నా కెందుకో మనసు బావుండలేదు. కుడికన్ను అదురుతోంది.' నీళ్లు నిండిన కళ్లతో భయంగా చూస్తూ అడిగింది జానకి.

'ఏంటీ...అదుర్లూ, బెదుర్లూ? రైల్లో ఆవిడ చెప్పిన మాటల్ని బాగా తల కెక్కించుకున్నావ్. రైళ్లు పడిపోవడం గురించి పేపర్లలో చదివి రైలెక్కడం మానేస్తున్నామా? ఒక ఏడాది చేసి, హైదరాబాద్‌కి ట్రై చేస్తాలే.' విసుక్కుంటూనే సముదాయించాడు రాంగోపాల్.

ఆ రోజుకి లాడ్జిలో బసచేసి మర్నాడు పొద్దున్నే జీపులో హీనూలోని శుక్లా కాలనీలో తమకు ఏర్పాటు చేయబడిన ఇంటికి వెళ్లారు. ఇంటిముందున్న అందమైన క్రోటను మొక్కలు, పూలమొక్కలు చూడగానే జానకికి కాస్త సేద దీరినట్టు అనిపించింది.

***

స్వాతి సెకండ్ స్టాండర్డ్‌లో, సౌమ్య ఎల్‌కేజీలో చేరారు. పైన ఉంటున్న ఇంటివాళ్ల పిల్లలు చదివే స్కూల్లోనే చేరడంవల్ల వాళ్లతో కలిసి రిక్షాలో వెళ్లివస్తున్నారు. నెలరోజులు గడిచిపోయాయి. మూర్తి హెడ్డాఫీసులో పని ఉండడంవల్ల ఊరెళ్లాడు. చుట్టు పక్కల ఎవరూ పరిచయం కాలే దింకా జానకికి. ఆడవాళ్లెవరూ రోడ్డుమీద కాని, బయట గేటువద్ద కాని కన్పించ రెక్కువగా. ఎప్పుడూ గోధుమలు బాగు చేసుకుంటూనో, స్వెట్టర్లు అల్లుకుంటూనో ఇళ్ల లోనే ఉంటారు. తనే పరిచయం చేసుకుందామా పలకరించి అనుకుంటే నవ్వీ నవ్వనట్టు నవ్వి వెళ్లిపోతారు.

ఆరోజు శ్రావణ పూర్ణిమ. రాఖీ పండుగ.



పిల్లల కేరింతలతో, ఎరుపు-పసుపు రంగుల తోరాలు కట్టుకున్న చేతుల కరచాలనాలతో, నవ్వులతో సందడిగా ఉంది ఇంటి ఓనర్ సిన్హాగారి ఇల్లు. 'అబ్బ! ఇన్నాళ్లకి వీళ్ల మనుషుల్లా కనిపిస్తున్నారు' అనుకుంది జానకి.

ఇంతలో ఏదో కలకలం. రెండు టాక్సీలు ఇంటి ముందు ఆగాయి. ఎవరో పోయారని చెప్పి శోకాలు పెడుతూ సిన్హా కుటుంబం హడావిడిగా టాక్సీల్లో వెళ్లిపోయారు. ఇల్లంతా నిశ్శబ్దం అయిపోయింది. పండుగ పండుగ అని మురిసినంతసేపు లేదు అనుకుంది జానకి. ఆమెకు భోరున ఏడవా లనిపించింది. ఊరు కొత్త. పరిచయస్తు లెవరూ లేరు. ఇంటికి ఫోన్ కూడా లేదు. రాంగోపాల్ ఓనర్ ఇంటికి ఫోన్ చేస్తా నన్నాడు. ఇంటివాళ్లు కూడా వెళ్లి పోవడంతో లంకంత కొంపలో బిక్కు బిక్కు మంటూ...పసిపిల్లలతో ఒంటరిగా...గుండె భారం తీరే దాకా వెక్కి వెక్కి ఏడ్చింది జానకి.

ఇంతలో ఎవరో కాలింగ్ బెల్ కొట్టారు. కిటికీలోంచి చూసింది. గూర్ఖా అతను నిలబడి ఉన్నాడు. 'దీదీ, రాఖీ కా ఖీర్ నహీ ఖిలావోగీ' అన్నాడు. యాభై ఏళ్ల ముసలాడివి నీకు నేను అక్కనా? అనుకుని; పోన్లే ఈ జనారణ్యంలో ఒక్కడైనా ఇవాళ నన్ను మనిషిలా పలకరించాడు అనుకుని ఇంట్లో ఉన్న రసగుల్లాలు ఒక ప్లాస్టిక్ కవర్లో వేసి ఇచ్చింది. 'దీదీ! ఇంటివాళ్లు లేరని భయపడకు. రాత్రి ఏదైనా అవసరం అయితే పిలు, ఇక్కడే ఏంటాను' అంటూ ఇంటి ఎదురుగా ఖాళీ స్థలంలో కంకర్రాళ్ల గుట్టలు, తుమకల పక్కన మూలగా ఏన్న ఒక గది చూపించాడు.

ఆ రోజు రాత్రి సౌమ్యకి ఒళ్లు కాస్త వెచ్చగా ఉంటే బాటిల్‌లో కొంచెమే మిగిలున్న క్రోసిన్ సిరప్ వేసింది జానకి. సౌమ్య లేచి భళ్లున

## ముద్దంటే అలర్జీ

కొందరు భామలకు ఇలా కూడా వుంటుందట. వారి భాగస్వాములు తీసుకున్న ఆహారంలో వీరికి అలర్జీ కలిగించే పదార్థాలున్నప్పుడు ముద్దు వల్ల అలర్జీ కలుగుతుందట. దీనికి వారి శారీరకతత్త్వం చాలా సున్నితంగా వుండటమే కారణం. వేరుసెనగలు, ఆపిల్స్ వంటివి తిన్న తరువాత నోరు, పెదవులు బాగా కడుక్కోకుండా వుంటే, వాటి తాలూకు కణాలు పెదవులకు అతుక్కుని వుండి ఇట్లాంటి ఇబ్బందిని కలిగిస్తున్నాయంటున్నారు వైద్యనిపుణులు. అంతెందుకు, వేరుసెనగలు తినేవారు తామున్న గదిలో వున్నా అలర్జీ అంటున్నారు కొందరు మహిళలు. ఇదేం చిత్రమో!

ఎన్.

## మిత్రుడంటే అతనే!

ఇది రవీనాటండన్ అభిప్రాయం. రవీన తన తొలి చిత్రం 'పత్థర్ కే ఫూల్'లో సల్మాన్‌ఖాన్‌తో చేసింది. ఇప్పుడు తను తీసిన తొలి చిత్రం 'స్టంప్డ్'లోనూ అతన్నే హీరోగా తీసుకుంది. "అడగ్గానే చేయటానికి అంగీకరించాడు. నాకు చాలా ఆనందం కలిగింది. అవసరాల్లో మిత్రులను ఆదుకుంటాడు, గుప్తదానాలు చేస్తాడు అని వినటమే కానీ, ఇవాళ నా అవసరానికి కూడా ముందుకొచ్చి నాకు ఆసరాగా నిలబడ్డాడు. మంచి మిత్రుడని నిరూపించాడు" అంది రవీన, సల్మాన్‌ను పొగుడుతూ.

ఎన్.



వాంతి చేసుకుంది. జ్వరంతో ఒళ్లు కాలిపోతోంది. తమ ఇంటికి కుడివైపుగా నాలుగైది ళ్లవతల డాక్టర్ చిత్ర, చిల్డ్రన్ స్పెషలిస్టు అన్న బోర్డు చూసినట్టు గుర్తొచ్చింది. గబగబా బయటకొచ్చి ఇంటిగేటు దగ్గర నిలబడి చూసింది. గూర్ఖా లేడు. రౌండ్స్‌కి వెళ్లినట్టున్నా డనుకుని పక్కింటికి, తమ ఇంటికి మధ్య నున్న కాంపౌండ్ వాల్ దగ్గరకొచ్చి ఏమని పిలవాలో తెలియక అటూ యిటూ తచ్చాడి ఏమైతే అయిందిలే పిల్లలిద్దర్నీ తీసుకొని డాక్టరు దగ్గరకి వెళ్తాను అనుకుంది. స్వాతి గాఢ నిద్రలో ఉంది. లేవడం ఇష్టం లేక సౌమ్యని భుజాన వేసుకుని శాలువా కప్పింది. స్వాతికి మెలుకువ వచ్చినా భయపడకుండా ఉంటుందని డ్రాయింగ్ రూమ్‌లో తక్కువ వాల్యూమ్‌లో టేప్ రికార్డర్ పెట్టింది. ఇంటికి తాళం వేసి, గేటుకు కూడా తాళం వేసి రోడ్డుమీద పరుగులాంటి నడకతో గబగబా వెళ్లింది. తీరా వెళ్లేసరికి డాక్టర్ ఇంటికి తాళం వేసుంది. అయ్యో డాక్టర్ లేదే అనుకుంటూ వెనక్కి వస్తూ...'ఇంత ధైర్యంగా ఎలా రాగలిగాను? కడుపుతీపి ఎంతటి సాహసమైనా చేయిస్తుంది కదా' అనుకుంది.

సౌమ్యని లోపల పడుకోబెట్టి గేటు దగ్గర నుంచుంది. సైకిల్‌మీద గూర్ఖా వస్తూ కనిపించాడు. 'ఏయ్ గూర్ఖా...గూర్ఖా.' కంగారుగా పిలిచింది అతను వచ్చేలోపలే.

'నా పేరు గూర్ఖా కాదమ్మా. బంబాధర్' అన్నా డతను నవ్వుతూ.

ఏదో ఒక అదర్‌లే అనుకుంటూ, సౌమ్యకి జ్వరంగా ఉందని, డాక్టర్ దగ్గరకు వెళ్లివచ్చాననీ ఆమె లేదని చెప్పింది. అరెరె ఇంత రాత్రి వేళ ఒంటరిగా ఎందుకెళ్లావ్. నేను వచ్చేవరకు వెయిట్ చెయ్యవలసినదని కోప్పడి, 'పక్కవీధిలో ఉన్న మందుల షాపు ఓనరు ఇంటికి వెళ్లి తీసుకువస్తాను మందుపేరు రాసి ఇ'మ్మని అడిగాడు. లోపలికొచ్చి మందుల పేర్లు రాసి ఆ చీటీ, డబ్బులు అతని కిచ్చింది. లోపలికి వస్తూ టైము చూసింది. పదకొండున్నర.

సౌమ్య మూలుగుతూనే నిద్రలోకి జారుకుంది. బింబాధ రొచ్చి కాలింగ్ బెల్ కొడ్తే పిల్లలు డిస్టర్బ్ అవుతారని బయటకి వచ్చి గేటు దగ్గర నిలబడింది. అంత వెన్నెల వెలుగులోనూ, ఆ నిశ్శబ్దంలో ఆమెకు భయమేసింది. ఇక్కడి వాళ్లకి పౌర్ణమికూడా అమావాస్యే కదా. వెన్నెల్లో విహారం అంటే ఏమిటో తెలియదులా ఉంది వీళ్లకు అనుకుంది. నిర్మానుష్యంగా ఉన్న రోడ్డును చూస్తూ వైజాగ్‌లో సంక్రాంతి రోజుల్లో తను రాంగోపాల్‌తో కబుర్లు చెప్తూ రాత్రి ఒంటిగంటదాకా ముగ్గులు వెయ్యడం గుర్తొచ్చింది. ఎన్నాళ్లు ఉండాలో ఇక్కడ? నెలరోజులకే పిచ్చెక్కిపోతోంది అనుకుంటూ కాంపౌండ్ వాల్ చివర నీళ్లుతోడే మోటారున్న రూమ్ వద్ద నిలబడింది. అక్కడ గుబురుగా మనిషెత్తు క్రోటన్స్ ఉండడంవల్ల తనెవరికీ కనబడదు అనుకుంది.

రోడ్డుమీద పుచ్చపువ్వులా పరుచుకుని వున్న వెన్నెలని చూస్తుంటే పౌర్ణమి రోజుల్లో బాల్కనిలో చెక్క ఉయ్యాలపై తనూ, రాంగోపాల్ చేతులు పెనవేసుకుని కూచుని ఎగిసిపడే అలలని చూస్తూ గడిపిన మధుర క్షణాలు ఆమెకు గుర్తొచ్చాయి. తను 'అన్ని నీళ్లుండీ సముద్రాని కెంత దాహమో చూడు... వెన్నెల సుధలను జుర్రేస్తోంది కదూ!' అంటే, రాంగోపాల్ 'ఏమో! నా కయితే మా తాతయ్య పెరుగన్నాన్ని ఇలాగే బర్రుమంటూ జుర్రేవాడు. అది గుర్తొస్తోంది. ఆ ఘోష ఏం వింటావ్? నా గుండె గోడు విను' అనేవాడు. 'వెన్నెల తెరవెనుక నక్షత్రాలేం చేస్తున్నాయో?' అంటే, 'చెప్పనా' అంటూ బాల్కనీ తెర వేసేవాడు.

ఆమె జ్ఞాపకాలకు భంగం కలిగిస్తూ స్కూటర్ శబ్దం వినబడింది. రోడ్డుమీద స్కూటర్ వస్తూ కనబడింది. స్కూటర్ తమ ఇంటిని దాటి చిత్ర ఇంటిముందు ఆగింది. స్కూటర్ మీద ఉన్నతను తెల్లకుర్తా, పైజామా వేసుకుని నల్లటి శాలువా కప్పుకు నున్నాడు. భుజాన ఖద్దరు సంచీ వేళ్లాడుతోంది. స్కూటర్ తమ ఇంటిని దాటుతున్నప్పుడు అతని గుండ్రటి మొహం, బట్టతల, ఉబ్బినట్టుగా ఉన్న బుగ్గలు, కనుముక్కుతీరు జానకికి స్పష్టంగా కన్పించాయి. అప్రయత్నంగా ఆమె తల తిప్పి డాక్టర్ ఇంటివైపు చూసింది. అతను స్కూటర్ దిగి భుజాన ఉన్న సంచీలోంచి రెండు పెద్ద కాయితాలు తీశాడు. వాటి వెనుక గమ్ రాసి డాక్టర్ ఇంటిగేటు పక్కన ఉన్న స్తంభానికి ఒకటి, ఇంటి ముందున్న చింతచెట్టుకి ఒకటి అతికించి వెళ్లిపోయాడు.

ఏంటి చెప్మా? ఇంత రాత్రివేళ? ఏం అయ్యుంటుంది అనుకుంది. ఒంటరిగా నిలబడటానికి భయమేసి, జానకి లోపలి కొచ్చేసింది. ఉడుకులోన్ చుక్కలు కలిపిన నీళ్లలో రుమాలు ముంచి సౌమ్య తలకు ఒకటి రెండు డిగ్రీలు జ్వరం తగ్గేవరకు పట్టీ వేస్తూనే ఉంది. బింబాధర్ కోసం చాలా సేపు వెయిట్ చేసి నిద్రపోయింది.

పొద్దున్నే ఆలస్యంగా వచ్చిన పాలతను వస్తూనే, 'అమ్మా! బయట చాలా గడబిడగా ఉంది. అందుకే ఆలస్యంగా అయ్యింది' అన్నాడు జానకి ఏమీ అడగక పోయినా.

ఏం వినాల్సి వస్తుందోనని భయపడ్తూనే 'ఏమయింది?' అనడిగింది.

'ఒకటి, రెండు కాదు; మూడు ఘోరాలమ్మా. గూర్ఖాని కాళ్లూ, చేతులు కట్టివడేశా రెవరో. డాక్టరమ్మ కనబడటం లేదుట. మరేమో... మెయిన్ రోడ్ మీదున్న ప్రెస్ యజమానిని ఎవరో కత్తితో చంపాలని చూస్తే పెనుగులాడి బయటపడ్డాడు. చేతికి గాయమైంది' అన్నాడు పాలు గిన్నెలో పోస్తూ.

అప్పటికే వివర్ణమైపోయిన ముఖంతో నోట మాటరాక నిలబడి ఉన్న జానకి తేరుకుని, 'గూర్ఖా చనిపోయాడా?' అనడిగింది. పాలవాడు 'ఏమో....తెలియదని' చెప్పి, 'పిల్లలను స్కూల్‌కి పంపకమ్మా. ఇదంతా డాకూపనే' అని వెళ్లిపోయాడు.

అతను వెళ్లిపోయాక గేటుతాళం వేసి, కిటికీ తలుపులన్నీ మూసేసి, పిల్లల మధ్యన పడుకుండిపోయింది. ఆమె ఆలోచనలు పరిపరి విధాల పోతున్నాయి. రాంగోపాల్ రాగానే చెప్పి పిల్లలతో వైజాగ్ వెళ్లిపోవాలని నిర్ణయించుకుని లేచి, కాఫీ తాగి పిల్లలకి పాలు తాగించింది. సౌమ్య మళ్లీ వాంతి చేసుకోవడంతో బయటకు రాక తప్పలేదు ఆమెకు. ఒకసారి గేటువద్ద నిలబడి తొంగిచూసింది. డాక్టర్ చిత్ర ఇంటిముందు పోలీసు లున్నారు. వచ్చేపోయే వారంతా చింతచెట్టుకి అతికించి ఉన్న పోస్టర్‌ని చదివి ఏదేదో చర్చించుకుంటున్నారు.

పక్కింటి గేటువద్ద నిలబడి ఉన్న శ్రీవాత్సవ్‌తో 'పాపకి జ్వరంగా ఉంది. సహాయం చేస్తారా?' అనడిగింది.

ఆయన 'డాక్టర్‌కి ఫోన్ చేసి పిలి పిస్తాను.... కంగారు పడకండి' అని చెప్పి వెళ్లి పోయాడు.

పదినిమిషాల్లో ఆటోలో డాక్టరు వచ్చి, మందు లిచ్చి ఫీజు, ఆటో చార్జి తీసుకొని వెళ్లిపోయాడు. జానకి గుండె కాస్త తేలికపడింది. పక్కింటి శ్రీవాత్సవ్‌కి మరీ మరీ థాంక్స్ చెప్పింది. 'వట్టి థాంక్స్ చెప్తే సరిపోదు. ఇడ్లీ, సాంబార్ తినిపించాలి' అని నవ్వి వెళ్లిపోయా డాయన. సాంఘిక, రాజకీయ, మతపరమైన పరిస్థితుల వల్ల కలిగే కల్లోలాలకు భయపడి స్నేహభావాన్ని చంపుకుంటున్నా రిక్కడివాళ్లు...చాలా నిరాడంబరులు అనుకుంది. బయట జరుగు తున్న గందరగోళం గురించి ఏం తెల్సుకోవా లన్పించలే దామెకు. ఇంటిపనులలో నిమగ్నమైంది.

ఇంటిముందు మళ్లీ ఏదో కలకలం. కిటికీ లోంచి చూసింది. అక్కడివారిని ఏదో వాకబు చేస్తున్న ఇన్‌స్పెక్టర్‌ని చూసి బహుశా ఇన్వెస్టి గేటింగ్ ఇన్‌స్పెక్టర్ అయ్యుం డచ్చనుకుంది. ఇంతలో ఆయన కాలింగ్‌బెల్ కొట్టాడు. వరండా తలుపు తీసింది.

'నాపేరు జగదీశ్ రాయ్. మీరు గేటు తీస్తే కాస్సేపు మీతో మాట్లాడాలి' అన్నాడు.

భయపడుతున్నట్టు పైకి కనపడకుండా వెళ్లిగేటు తీసి ఒక కుర్చీ తెచ్చి పూలమొక్కల దగ్గర వేసింది జానకి. 'పోలీసులంటే ఎందుకమ్మా భయం? దుండగులకు భయపడాలి గాని' అని నవ్వి 'లోపలికి రానివ్వవా? పోన్లే... ఈ మొక్కల మధ్య హాయిగా ఉంది' అన్నా డతను.

ఆమెతో కాస్సేపు భర్త, పిల్లల గురించి వాకబు చేసి 'రాత్రి మీరు బింబాధర్‌ని మందు తెమ్మని పంపించారా?' అనడిగాడు ఎంతో నెమ్మదిగా.

ఆమె అవాక్కయింది. 'గేటు దగ్గర నిలబడ్డ వాళ్లంతా వింటే బావుండదు. వరండాలో కూచుందాం పదండి' అన్నాడు. అతని దృష్టి మోటారు రూమ్‌వద్ద క్రోటన్ మొక్కల మధ్య నున్న శాండల్స్‌మీద పడడం జానకి గ్రహించింది. రాత్రి కంగారులో అవి తనక్కడ మర్చిపోయిన సంగతి గుర్తొచ్చింది. ఈయన చాలా కీన్ అబ్జర్వర్ అనుకుంటూ కుర్చీని వరండాలో వేసింది.

## శతాయుష్మాన్ భవ!

అని తమకు నమస్కరించిన పిన్నవారిని పెద్దలు దీవిస్తుంటారు. అమెరికాలో మాత్రం శతవృద్ధులున్న కుటుంబాల మీద చేసిన పరిశోధనల వల్ల తేలిన సంగతులు కొన్ని వున్నాయి. వందేళ్లున్న పెద్దలున్న కుటుంబాల్లో మగపిల్లలు 17 శాతం వరకూ ఆ వయసుకు దగ్గర దగ్గరగా జీవిస్తారట కానీ, ఆడపిల్లల కంత వయసు వుండదట. దీన్ని బట్టి 444 కుటుంబాల్లో ఒకరు వందేళ్లు పైబడిందాకా జీవిస్తారు. అంటే ఎక్కువ వయసు వరకూ జీవించాలంటే, ఆనువంశికత చాలా అవసరం. చాలా కాలం బతికిన వ్యక్తి తన కుటుంబసభ్యులను రెండు మూడు తరాల వరకూ ఆరోగ్యపరంగా రక్షించగలుగుతాడు తన అనుభవంతో. కనుక అందరూ తమ పిల్లలను "నూరేళ్లూ చల్లగా జీవించు!" అని దీవించటం ప్రారంభించాలని వారు చెబుతున్నారు.

ఎస్.

వరండాలో కొచ్చి కూచున్నాక 'మీ చాకలి పద్దు పుస్తకం ఒకసా రిస్తారా?' అనడిగాడు.

ఆమె ఇచ్చింది. జేబులోంచి ఒక కాయితం ముక్క తీసి, ఆ బుక్‌లో ఒక చినిగిన పేజీ వెతికి ఆ రెండూ జోడించి ఆమెకు చూపాడు. ఆమె చేతులు చల్లబడిపోయాయి.

'చెప్పండి. మీరు మాకు సహకరిస్తే డాక్టర్ చిత్రను ప్రాణాలతో రక్షించగల్గుతాం. బింబాధర్ చనిపోలేదు. హాస్పిటల్‌లో ఉన్నాడు. స్పృహ వచ్చాక జరిగింది ఎలాగూ చెప్తాడు. ఈలోగా ఆలస్యం కాకుండా మీకు తెలిసింది చెప్పి హెల్ప్ చేస్తే చిత్రను సేవ్ చెయ్యొచ్చు. బింబాధర్ జేబులో దొరికిన ఈ స్లిప్ వెనుక ఉన్న భాష తెలుగు అని తెల్సుకున్నాం. తెలుగు తెలిసిన ఒకరు ఇది దోబీకి వేసిన బట్టల లిస్ట్ అని చెప్పారు. ఆ ఒక్క ముక్క ఆధారంగా, శుక్లా కాలనీలో ఉన్న ఆంధ్రులు మీరొక్కరే అని తెలుసుకొని వచ్చాను. ప్లీజ్! మీరేమైనా చూస్తే చెప్పండి. మీరెన్ని గంటలకు బింబాధర్‌ని పంపించారు? అప్పుడు రోడ్డుమీద ఎవరినైనా చూశారా? బాగా గుర్తు తెచ్చుకుని చెప్పండి' అన్నాడు.

'పదకొండున్నరకు పంపించాను.' జానకి వణుకుతున్న గొంతుతో గొణిగినట్టుగా చెప్పింది. ఆమె కళ్లలో దొరండా జంక్షన్‌లో వేళ్లాడగట్టిన పోలీస్ ఇన్‌ఫార్మర్ శవం మెదులుతోంది. మెల్లగా కళ్లు మూతలు పడి పక్కకు ఒరిగిపోయింది.

జగదీశ్ రాయ్ గబగబా అసిస్టెంట్‌ని పిలిచాడు. లేడీ కానిస్టేబుల్ మీనా వచ్చింది. 'అటెండ్ హర్' అన్నాడు. ఆమె లోపలికెళ్లి ఫ్రిజ్‌లోంచి చల్లటినీళ్లు తెచ్చి జానకి చేత తాగించింది. జానకి కాస్త తేరుకున్నాక, 'చూడు మేడమ్! రామ్ సార్ ఫ్యామిలీతో సాత్ ఇండియా టూర్‌కి పెట్టిన లీవ్ కాన్సిల్ చేసుకున్నాడు చిత్ర విడుదలకోసం. ఆయన ఆపదలో ఉన్నవారికి దేవుడు. పోలీసాఫీసరని బెదిరిపోవద్దు. ఎవరితో ఎలా ప్రవర్తించాలో విచక్షణ ఉన్నవాడు. నిన్న రాఖీనాడు ఎంతమంది స్త్రీలు రక్షాబంధన్ కట్టారనుకున్నావ్. నువ్వేదయినా చూసుంటే చెప్పు. భయపడకు' అంది మీనా.

'ఏదయినా చూస్తే కదా చెప్పడానికి. ఇటువంటి ఊళ్లో పిల్లలతో ఎలా వుండాలా అని భయపడ్తున్నా నంతే' అంది జానకి.

లోపల మీనా జానకిని స్వాంతన పరుస్తుండగా వరండాలో కూచున్న జగదీశ్ రాయ్ ఉదయం చిత్ర ఇంటిలో తను పరిశీలించిన వాటిని

గుర్తుకు తెచ్చుకుంటున్నాడు. హాల్లో టేబిల్ మీద ఉన్న గిఫ్టు పేకెట్ మీద వున్న లేబిల్‌లో 'నీ అన్న సహాయ్' అని రాసి ఉంది. వయలెట్ కలర్ స్కెచ్ పెన్‌తో రాయబడి ఉంది. బయట స్తంభానికి అతికించి వున్న లెటర్‌లో గ్రీన్ కలర్ స్కెచ్ పెన్‌తో రాసి ఉంది.

తను మళ్లీ వచ్చేవరకు ఇక్కడే వుండమని మీనాకు చెప్పి మెయిన్ రోడ్ మీద వున్న ప్రెస్‌కు వెళ్లాడు జగదీశ్ రాయ్. ప్రెస్ ఓనర్ని జరిగినదంతా మళ్లీ వివరంగా చెప్పమన్నాడు. రాత్రి పదకొండున్నర ప్రాంతంలో ఎవరో బెల్ కొట్టారని, తను కిటికీ తలుపుతీసి చూడగా నల్లటి ముసుగు వేసుకున్న వ్యక్తి పేపర్ మీద రాసి ఉన్న మేటర్ చూపించి ఒక్కగంటలో ఈ కరపత్రాలు ప్రింటు చేసి ఇమ్మనీ లేదా ప్రెస్ మొత్తం తగలబెట్టామని బెదిరించాడని చెప్పాడు. ఆ మేటర్‌లో ఊరి పెద్దలందర్నీ దూషిస్తూ ఉండడంవల్ల తను తిరస్కరించి కిటికీ మూసేలోపల చేతిమీద కత్తితో గాయం చేశాడని చెప్పాడు. ఆ మేటర్ ఏ రంగు ఇంకుతో రాయబడి ఉందని అడగగా గ్రీన్ కలర్ స్కెచ్ పెన్ అని చెప్పాడు ప్రెస్ యజమాని, గుర్తు తెచ్చుకుంటూ.

ప్రెస్ వద్దనుండి డాక్టర్ చిత్ర ఇంటివద్దకు వచ్చి స్తంభానికి అతికించి ఉన్న పోస్టర్‌ను పరిశీలనగా చూశాడు. ఇంతకు ముందు చూసి ఉన్నప్పటికీ అక్షరాలు రాసిన విధానం, వాడిన వాక్యాలు, పదజాలం అబ్జర్వ్ చేశాడు. చిత్ర విడుదల కావాలంటే ఏమి చెయ్యాలో మరల తెలియజేస్తాము...ఇరవై లక్షలు కాష్ రెడీ చేసుకొని ఉంచమని,,,రాష్ట్రంలో అలజడులు కల్గిస్తున్న తీవ్రవాద సంస్థ పేరు రాసి ఉంది. అతని దృష్టి కాష్ అని రాసి ఉన్న అక్షరాలపై నిలిచిపోయింది. కాస్ అని రాసి ఉంది. అటువంటివే కొన్ని గమనించాడు.

చిత్ర ఇంటినుంచి వెనక్కి వచ్చి మీనాను తీసుకుని సహాయ్ ఇంటికి వెళ్లాడు. సహాయ్ చిత్రకు అన్నయ్య. ఆయన, భార్య, పిల్లలు ఏకధాటిగా విలపిస్తున్నారు. వారిని ఓదారుస్తూనే ఇంటిని, ఇంటి పరిసరాలను గమనించి జగదీశ్ రాయ్ వెళ్లిపోయాడు.

జగదీశ్ రాయ్ సాయంత్రం ఐదుగంటలకు జానకి వద్దకు వచ్చాడు. తేటగా ఉన్న జానకి ముఖాన్ని చూసి పలకరింపుగా నవ్వాడు. అతను యూనిఫాం కాకుండా ధోవతి, కుర్తా ధరించాడు. తీర్చి దిద్దినట్టుగా కనుబొమ్మలు, ఆత్మవిశ్వాసం ప్రతిఫలిస్తున్న విశాలమైన కళ్లు, ముఖంలోని గంభీరతకు భంగం కలుగకుండా పెదవుల్లోనే దాగిపోయిన చిరునవ్వుతో స్వామి వివేకానందలా ఉన్నాడు అనుకుంది జానకి. కూచోమని చెప్పి కాఫీ కలపడానికి లోపలికెళ్లింది.

రాంచి దూరదర్శన్‌లో వార్తలు వచ్చే టైమ్ అయిందని జగదీశ్‌రాయ్ లేచి టీవీ ఆన్ చేశాడు. వార్తలు వస్తున్నాయి. క్రితం రాత్రి జరిగిన సంఘటనలను వివరిస్తూ ఈ మూడు సంఘటనలూ తీవ్రవాదుల పనే అంటూ డాక్టర్ చిత్ర కుటుంబ సభ్యులు విలపిస్తున్న దృశ్యాలు చూపిస్తున్నారు. జగదీశ్ రాయ్ చేతికి కాఫీ కప్‌ను అందిస్తూ టీవీలో వారిని చూసిన జానకి ఒక్కసారి ఉలిక్కిపడింది. ముందుకు వంగి పరిశీలనగా చూసి 'వారెవరు?' అనడిగింది.

ఆమెనే గమనిస్తున్న జగదీశ్‌రాయ్ 'ఆ బాల్డ్ హెడ్డాయన చిత్ర అన్నయ్య సహాయ్, ఆ పక్కన ఉన్నతను డాక్టర్ సుధాంశు మిశ్రా-- చిత్రకు కాబోయే భర్త అని చెప్పాడు. టీవీలో స్తంభానికి, చింత చెట్టుకి ఉన్న పోస్టర్స్ క్లోజప్‌లో చూపించారు. కుతూహలంగా జానకి గబగబా చదివింది. ఆమె ముఖకవళికల్లోని మార్పును గమనిస్తూ 'మీకు హిందీ చదవడం వచ్చా?' అనడిగాడు. 'ఏవో పరీక్షలు రాశాను. వచ్చు' అని పొడి పొడిగా సమాధానం చెప్పి వార్తలు వింటోం దామె. చిన్న రెడీమేడ్ బట్టల దుకాణదారుడైన, స్వంత ఇల్లు కూడా లేని ముగ్గు రాడపిల్లల తండ్రి సహాయ్ తన చెల్లెలిని రక్షించడ మెలా అని కుమిలి కుమిలి విలపిస్తున్నాడని, సుధాంశు మిశ్రా తను ప్రేమించిన చిత్రకోసం, ఎంత ధనమైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రాణా లివ్వడానికి సైతం వెనుకాడ నంటున్నారని చెప్పారు.


'సహాయ్ చిత్రకు స్టెప్ బ్రదరా?' అనడిగింది

'కాదు. స్వంత అన్నయ్యే. ఎందుకల అడుగుతున్నావ్? ఆయనే కిడ్నాప్ చేసి ఉంటాడని అనుమానం వచ్చిందా?' అని పెద్దగ నవ్వాడు జగదీశ్ రాయ్.

జానకి మొహంలోని రక్తం అంతా ఒక్కసా మెదడులోకి ప్రవహించినట్టు అనిపించి కణతల నొక్కుకుంటూ, 'ఇలాంటప్పుడు మీ పోలీసుల జోక్సు ఎలా వెయ్యగలుగుతారు?' అంది.

'జోక్స్ వెయ్యక ఏం చెయ్యాం? ఒక్కొక్క గంట గడిచిపోతుంటే కుటుంబ సభ్యులకంటే మేమే ఎక్కువ టెన్షన్ పడతాం. ఒక్క ఆధారం చిన్న క్లూ దొరికినా చాలు చిన్న తీగతో డొంకంతా కదపగలం. చెప్పడానికి ఎవరు ముందుకు రారు. నా కొక వ్యక్తిమీద అనుమా ముంది. మాకు దొరికిన ఆధారం చాలదు దాన్ని దృఢపరచేందుకు మరొక్క బలమైన క్లూ కావాలి. చెప్పమ్మా!' జానకి తలమీద చెయ్యివే నిమురుతూ. 'నీ అన్నయగా భావించు. పేరుగాని, ఫొటోగాని ఏదీ బయటకు రాదు పేపర్లలో రాదు. మాకు కొందరు స్త్రీల వృద్ధులు, బిక్షగాళ్లు, పిల్లలు కూడా సహాయ చేస్తుంటారు. వాళ్ల పేర్లను గుట్టుగా ఉం కేవలం ఆ ఆధారంతో ఇన్వెస్టిగేట్ చేస్తాం. సా స్త్రీని రక్షించడానికి నీ పిరికితనాన్ని వదిలేయ్ మానవత్వం ఉన్న మనిషిగా ఆలోచించు.' అ కళ్లలోకి అర్థింపుగా చూస్తూ, 'రాత్రి ఎవరినై చూశావా?'

మంద్ర స్వరంతో అతను అడుగుతుం ఆమెలో ఏదో కదలిక....ఏదో ట్రాన్స్‌లో ఉ దానిలా కంపించిపోతూ ఇపుడు టీవీలో చూసి



## మేమ్మాత్రం తక్కువా?

“హమ్ భీ హైం జోశ్ మేం...” అంటూ 'జోశ్' చిత్రంలోని పాట పాడుకుంటూ ఈ విన్యాసం చేస్తున్నారా? అనిపిస్తున్నది, ఈ ఫోటో చూస్తుంటే. మలేషియాలోని కౌలా లంపూర్‌లో జరగబోయే ఏషియన్ ఎక్స్‌ట్రీమ్ గేమ్స్‌లో స్కేటింగ్, బైసికిల్ స్టంట్ వంటివి జరుగుతాయి. వాటి కోసం ప్రాక్టీస్ చేస్తున్న ఓ సైకిల్ వీరుడి చిత్రంలో వున్నాడు. దీని ఫైనల్స్ ఆగస్టులో లాస్ ఏంజెలెస్‌లో జరుగుతాయి.

ఎస్.

చిత్ర అన్నయ్య స్కూటర్ మీద వచ్చి పోస్టర్ అతికించడం చూశానని చెప్పి సడన్‌గా స్పృహలోకి వచ్చిన దానిలా పిల్లలిద్దర్నీ అక్కున చేర్చుకుని, 'రాయ్ సాబ్! నాకొక్క సహాయం చేయండి. వైజాగ్‌కి టికెట్ తెప్పించి ఎలాగైనా నన్ను పంపే ఏర్పాటు చేయండి' అని వెక్కి వెక్కి ఏడ్చింది.

గబుక్కున ఆమె చేతిలో చెయ్యి వేసి 'ప్రామిస్! నీ కే హానీ జరగదు. మళ్లీ వస్తా ధైర్యంగా ఉండు' అని ఆమెకు థాంక్స్ చెప్పి గబగబా వెళ్లిపోయాడు జగదీశ్ రాయ్.

అతను సహాయ్ ఇంటిని పరిశీలించినప్పుడు టేబుల్‌మీద బిల్లు పుస్తకాల పక్కన కొత్తగా వయలెట్ రంగుల పెన్స్ చూసినప్పుడు కలిగిన అనుమానం, పోస్టర్లో వాడిన హిందీ అక్షరాలకు, తీవ్రవాదులు వాడే పదజాలాలకు తేడా కనిపించడంతో బలపడింది. జానకి చెప్పిన దానితో అరటిపండు ఒలిచినంత తేలికగా పరిష్కారమైనందుకు కృతజ్ఞతగా ఆమెకు ఏమివ్వగలను అనుకున్నాడు జగదీశ్‌రాయ్.

దోషిని పట్టుకునేందుకు రంగం సిద్ధం చేసుకుని సహాయ్ ఇంటికి వెళ్లాడు. సహాయ్ భార్య అత నింట్లో లేడని చెప్పింది. 'ఇంత విచారంలోనూ పాపం ఆయనకు దుకాణం తెరవక తప్పదా?' అనడిగాడు. ఆమె కాదని దుబాయ్‌లో వున్న క్లోజ్ ఫ్రెండ్ ఇల్లొకటి కాంకేలో ఉందని, రిపేర్లు చేయించి అద్దెకు ఇచ్చే ఉద్దేశ్యంతో ఉన్నారని, కూలివారికి డబ్బు లివ్వడానికి వెళ్లాడని చెప్పింది.

'అలాగా...కాంకేలోనా? అంత బాధలోనూ స్నేహితుని ఇంటి పనులకోసం వెళ్లారంటే నిజంగా చాలా గొప్ప మనిషి అని, రిపేర్లయిన తర్వాత ఆ ఇల్లు అద్దెకిస్తారా...మా వాళ్లెవరికో కావాలి. ఎడ్రస్ చెప్పగలరా?' అనడిగాడు.

ఆవిడ చెరువుకి దగ్గరగా ఉందని కొన్ని గుర్తులు చెప్పి అడ్రస్ ఇచ్చింది.

'థాంక్ గాడ్' అనుకుంటూ బయటపడి అసిస్టెంట్‌కు వైర్‌లెస్‌లో ఆదేశా లిచ్చాడు.

మర్నాడు లోకల్ హిందీ పేపర్లలో 'ఇరవై నాలుగుగంటల్లో డాక్టర్ చిత్రను విడిపించి నేరస్తున్ని పట్టి ఇచ్చిన బెంగాల్ టైగర్ జగదీశ్ రాయ్' అంటూ ఆకాశానికి ఎత్తుతూ, ఆయన ప్రెస్ రిపోర్టర్స్‌కి తెలియజేసిన విషయాలను తెలియజేశారు.

తీవ్రవాదుల పేరు నుపయోగించుకుంటూ కొందరు అవినీతిపరులు చేస్తున్న అక్రమాల కిదొక ఉదాహరణ.

చిన్న రెడీమేడ్ దుస్తుల దుకాణదారుడైన సహాయ్ అంతంతమాత్రంగా ఉన్న రాబడితో అప్పులు, ఆడపిల్లల పెళ్లిసమస్య, ఇవి చాలవన్నట్టు ఎంత ప్రయత్నించినా మానలేక పోతున్న దురలవాట్లతో బంధింప పడుతున్నాడు. సోదరి చిత్ర అపుడపుడు ఆదుకుంటున్నా అతని దురాశ ఈ పని చేయించింది. కొద్ది రోజుల్లో శ్రీమంతుడైన సుధాంశు మిత్రాను వివాహం చేసుకుని అమెరికా వెళ్లబోతున్న చిత్రను సాధనంగా చేసుకుని ఆమెను అమితంగా ఇష్టపడే మిత్రానుంచి డబ్బు కాజెయ్యా లనుకున్నాడు.

ముందుగా వేసుకున్న పథకం ప్రకారం గిఫ్టు తీసుకుని చిత్ర ఇంటికి వెళ్లాడు. రాఖీ కట్టిన చిత్రకు ఆమెకు తెలియకుండా సెడెటివ్ కలిపిఉంచిన పాయసం తాగించాడు. 'మీ వదిన నువ్వు భోజనానికి వస్తావని ఎదురు చూస్తోంది. నువ్వు తర్వాత రా. నేను షాపుకి వెళ్తున్నా' అని చెప్పి వెళ్లిపోయాడు. రోడ్డుమీద అయిదు నిముషాలు నిలబడి లోపలికెళ్లగా చిత్ర స్పృహ తప్పిపడి ఉంది.

కారు షెడ్ ఇంటి కాంపౌండ్ లోపల బిల్డింగ్ పక్కగా ఉండడంతో పక్క తలుపుగుండా ఆమెను ఎవరి కంటా పడకుండా ఆమె కారులో వెనక సీట్లో పడుకోబెట్టాడు. కాంకేలో ఖాళీగా ఉన్న స్నేహితుని ఇంటి కారు షెడ్‌లో ఆమెను బంధించి, కారును రైల్వే స్టేషన్‌లో వదిలిపెట్టాడు.

చిత్రను కిడ్నాప్ చేసినది తీవ్రవాదులని పోలీసులను తప్పుత్రోవ పట్టించడానికి, ప్రజలను భ్రమింపచెయ్యడానికి వాచ్‌మెన్ సైకిల్‌కి ఢీకొట్టి బంధించడం, ప్రెస్ యజమానిని బెదిరించడం, పోస్టర్స్ అతికించడం చేశాడు.

దక్షిణ బీహారు ప్రాంతపు వారు మాట్లాడే భాషకు, తీవ్రవాదులు లెటర్స్‌లో ఉపయోగించే భాషకు ఉండే తేడాను పోస్టర్స్‌లో గుర్తించడంవల్ల, ఇటువంటి పని అలవాటు లేనందువల్ల చేసిన మరికొన్ని పొరపాట్ల వల్ల తేలికగా పట్టుపడ్డాడు. కంచె చేనుని మేసినట్లు రక్షణగా ఉండవలసిన వారే దోచుకోవడం అమానుషం అని, ఇటువంటి సోదరుని చేతికి కట్టవలసినది రక్షాబంధన్ కాదు; ఇనుప సంకెళ్లు అని జగదీశ్ రాయ్ ఆవేశంగా చెప్పా'రని రాశారు.

కొన్ని క్లూలవల్ల చిత్ర బంధించబడిన ఇంటి ఆచూకి తెలుసుకొని, నిఘావేసి సహాయ్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని జగదీశ్ రాయ్ తెల్పినట్టు రాశారు.

సహాయ్, డాక్టర్ సుధాంశు మిత్రాతో హినూ నుంచి ఎయిర్‌పోర్టుకి వెళ్లేదారిలో ఎడమ పక్కవున్న శివాలయం గేటువద్ద డబ్బు ఉంచాలని, నిఘావేసినా, ఫాలో అయినా దాని ఫలితం మరొక ప్రముఖునిపై ఉంటుందని ఫోన్ చేసి ఎవరో బెదిరించారని చెప్పినట్టు సహాయ్ పట్టుబడిన తర్వాత మిత్రా వెల్లడించగా అతని పథకం పూర్తిగా వెలికి వచ్చింది. కాని అత నాశించిన డబ్బు చేతికి అందే లోపే చేతికి సంకెళ్లు పడ్డాయి.

వివరాలు చదివిన జానకి, ఎక్కడ తన ప్రస్తావన లేకపోవడంతో తేలిగ్గా వూపిరి పీల్చుకుంది. ఆమె భయం వటాపంచలై దాని స్థానంలో చిత్రను రక్షించగల్గిన తృప్తి చోటు చేసుకుంది. ధైర్యంగా పిల్లలిద్దరిని తీసుకుని తమ ఇంటికి దగ్గరలోనే ఉన్న గుడికి వెళ్లింది. పూజారి తీర్థం ఇస్తూ 'అకాల మృత్యు హరణమ్, సర్వ వ్యాధి నివారణమ్, శ్రీరామ పాదోదకమే శుభమ్' అంటూ ఆశీర్వదిస్తుంటే, ఆమెలో నిస్సత్తువ పోయి ఏదో శక్తి ప్రవేశించినట్టు అనిర్వచీయమైన అనుభూతి కలిగింది. ■



## ముద్దు ముద్దు కూన...!

'చిన్ని చిన్ని కూన... ముద్దు ముద్దు కూన!' అని 'రోజా' చిత్రంలోని ఆ పాటను మార్చి పాడుకోవలసివుంది ఈ సందర్భంలో. సైన్ డియాగో జూలో వున్న ఈ చిన్న 'కోవాలా' కూన, తన తల్లి గిజీ ఒడిలో ఒదిగి ఎంచక్కా నిద్ర పోతూంది. గత ఏడాది ఏప్రిల్ 30వ తారీఖున జన్మించిన ఈ జంతువు ఆకారం ఎలాగుందో తెలుసా? కేవలం వేరుసెనగగింజంత పరిమాణంలో. అందుకనే ఎప్పుడూ తన తల్లి పొట్ట మీదున్న సంచిలోనే దాక్కుని వుంటుంది, అప్పుడప్పుడూ బయటికి చూస్తూ.

ఎస్.